క్లుప్తంగా

ఆర్థికసాయం అందజేత

ఎల్కతుర్తి: మండల కేంద్రానికి చెందిన శనిగరం మహేందర్ ఇటీవలే ఉరేసుకుని ఆత్మ హత్య చేసుకున్న విషయం తెలిసిందే. మహేష్ భవన నిర్మాన రంగ కార్మికుడు కావడంతో ఆ సంఘ నాయకులు ఆదివారం బాధిత కుటుం బాన్ని పరామర్శించారు. అనంతరం మృతుని కు టుంబ సభ్యులకు రూ.10వేలు అందజేశా రు. పరామర్శించిన వారిలో నాయకులు బొం కూరి రాజు, ఎర్ర భద్రయ్య, అంబాల ర ఘు, అంబాల ప్రశాంత్, బొజ్జ బిక్షపతి, మొగిళి, రాజయ్య, శ్రీనివాస్, నగేష్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

ఆత్మకూరు : ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాం తత లభిస్తుందని పీఏసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ అన్నారు. మండలకేంద్రంలోని శ్రీవేణుగోపాల స్వామి ఆలయం సమీపంలోని కుటీరంలో శ్రీవేంకటేశ్వరస్వామి శరణాగతి దీక్షాదారులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగ వత్ చింతనలతో మానసిక ఆరోగ్యాన్ని పెం పొందించుకో వాలన్నారు.ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. రజని పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



కమలాపూర్ : మండలంలోని ఉప్పల్‌లో ఆదివారం మున్నూరు కాపు సంఘం 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామ మున్నూరు కాపు సంఘం వ్యవస్థాప కుడు చిట్టి సుందరయ్య, కోశాధికారి ర్యాకం సమ్మయ్య, నాయకులు అంద్రాసు శ్రీనివాస్, ర్యాకం శ్రీనివాస్, జక్కుల మల్లేష్, కొండ సతీష్, ర్యాకం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సంఘం కమిటీ ఎన్నిక

శాయంపేట : మండల కేంద్రంలో ఆదివారం రెడ్డి సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దుంపాల రాజిరెడ్డి, ఉపాధ్యక్షు లుగా దుంపాల రంజిత్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో గంగుల క్రిష్టా రెడ్డి, అబ్బు భాస్కర్ రెడ్డి, రాజు, నీల సంజీవ రెడ్డి, రంగా రెడ్డి, పాడి వీరారెడ్డి, దుంపాల ఇం ద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై చర్చకు రావాలి



దామెర : ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దామెర మం డలానికి చేసిన అభివృద్ధిపై చర్చకు రావాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గండు రాము బీజేపీ నాయకులకు ఆదివారం సవాల్ విసి రారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరకాల అభివృద్ధి ప్రదాత చల్లా ధర్మారెడ్డిపై అవాక్కులు, చెవాక్కులు పేలితే ఊరుకునేదిలే దని అన్నారు. పులుకుర్తి రైతుల ఆవేదనను అర్థంచేసుకున్న ఎమ్మెల్యే రోడ్డును మంజూరు చేస్తే, నిరాధారమైన ఆరోపనలు చేయడం మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతికి తగదని వెల్ల డించారు. సమావేశంలో ఎంపీపీ కాగితాల శం కర్, వైస్ ఎంపీపీ ఎండీ. జాకిర్‌అలీ, ఎంపీటీ సీల ఫోరం అధ్యక్షుడు పోలం కృపాకర్ రెడ్డి, దళితబంధు చైర్మన్ గరిగె క్రిష్ణమూర్తి, నాయకు లు శంకర్, దాడి మల్లయ్య, బత్తిని రాజు, ప్రసాద్, హింగె బాబురావు, రాజమౌళి తదిత రులు పాల్గొన్నారు.

మమతకు డాక్టరేట్



కేయూ క్యాంపస్: కాక తీయ యూనివర్సిటీలోని జువాలజీ విభాగంలో పరిశోధకురాలు గట్టి మమ తకు యూనివర్సిటీ డాక్టరే ట్‌ను ప్రకటించింది. సర్వే అండ్ ఎకలాజికల్ స్టడీస్ ఆఫ్ టర్మిటీస్ (ఐసోపెట్రా) ఇన్ కొత్త గూడ ఫారెస్ట్ రీజియన్ మహబూబాబాద్ డిస్ట్రిక్ట్, తెలంగాణ అనే అంశంపై ప్రొఫెసర్ ఈసం నారాయణ పర్యవేక్షణలో సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి మమతకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి మల్లారెడ్డి తెలిపారు.

కిట్స్ అధ్యాపకురాలికి...



హసన్‌పర్తి: ఆంధ్రప్రదేశ్ విజయవాడలోని కేఎల్ యూనివర్సిటీ నుంచి కిట్స్ ఇంజనీరింగ్ కళా శాల కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎల్.తరస్వి డాక్టరేట్ అందుకున్నారు. 'ఎన్ ఎఫిషియంట్ ఫైల్ యాక్సెస్ కంట్రోల్ టెక్నిక్ ఫర్ షేర్డ్ క్లౌడ్ డేటా సెక్యూరిటీ త్రో కీ సిగ్నేచర్స్ సెర్చ్ స్కీమ్' అనే అంశంపై కేఎల్ యూనివ ర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ తిరుపతిరెడ్డి పర్యవేక్ష ణలో సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి తరస్వికి డాక్టరేట్ అందజేశారు.

ఊపందుకున్న వరినాట్లు

- రబీకి సిద్ధమవుతున్న రైతులు
- దుక్కి దున్నడంలో నిమగ్నం



పొలంలో నాటు వేస్తున్న కూలీలు

ఎల్కతుర్తి : మండలంలో రబీ వరినాట్లు ఊపందుకు న్నాయి. ఖరీఫ్‌లో సాగుచేసిన వరిపంట ఆశించిన స్థాయిలో దిగుబడి రావడంతో ఆసక్తిగా రైతులు ఈ రబీకి వారం నుంచే సమాయత్తమయ్యారు. నెల రోజుల క్రితం పోసిన వరినార్లు నాట్లకు సిద్ధమ య్యాయి. ఎస్సారెస్పీ ఆయకట్టు కింది రైతులు నీటి విడుదల కావడంతో రైతులు దుక్కులు దున్నే పను ల్లో నిమగ్నమయ్యారు. కొందరు రైతులు పొలా లను ఇప్పటికే చదును చేసి నాటుకు సిద్ధం చేసి కూ లీల సహాయంతో నాట్లు వేయిస్తున్నారు. మండల పరిధిలో మొత్తం 19 గ్రామ పంచాయతీలకు మరో మూడు అనుబంధ గ్రామాలు ఉన్నాయి. వీటి పరి. దిలో 8,400 హెక్టార్లలో సాగుభూములు ఉన్నాయి. ఇందులో 3,200 హెక్టార్లలో రైతులు వరిపంటను సా గుచేస్తున్నారు. అయితే ప్రస్తుతం వ్యవసాయ బావు లకింద రైతులు 2,100 హెక్టార్లలో వరిపంటను సా గుచేసే అవకాశాలు ఉన్నాయి. ఎస్సారెస్పీ అధికారు లు నీటి విడుదలపై ఆన్‌ఆఫ్ పద్ధతిపై రైతులకు అవ గాహన కల్పించినట్లయితే మరో 900 హెక్టార్లలో సాగు విస్తీర్ణం పెరిగే అవకాశాలున్నాయన్నారు.

డ్రమ్ సీడర్ సాగుపై ఆసక్తి



పెరిగిన వరినారు



గొర్రు కొడుతున్న రైతు

కూలీల కొరతను దృష్టిలో పెట్టుకుని కొందరు రైతు లు డ్రమ్ సీడర్ వరిసాగు చేయడానికి ఆసక్తి కన బర్చుతున్నారు. తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంట సాగుచేసే అవకాశాలు ఉండటంతో రైతులు అటువైపు మొగ్గు చూపుతున్నారు. గత రెండు సవం త్సరాలుగా డ్రమ్ సీడర్ సాగుపై వ్యవసాయాధికారు లు అవగాహన కల్పించారు. దాని ప్రభావం రైతు లపై పడి సాగువిస్తీర్ణం పెరిగినట్లు అధికారులు తెలిపారు.

ఆరుతడి పంటలను సాగుచేసుకోవాలి



వరి సాగు విస్తీర్ణం అధికమవడంతో ధాన్యం కొను గోళ్ళలో ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉంది. దీన్ని దష్టిలో పెట్టకుని రబీలో రైతులు ఎక్కువగా ఆరుతడి పంట సాగువైపు మొగ్గు చూపాలి. వ్యవసాయ బావుల కింద నీటి అంచనా వేసుకొని దానికి తగిన విస్తీర్ణంలో పంటలు సాగుచేసుకోవాలి. నత్రజని శాతాన్ని తగ్గించుకోవడంతో పాటు సేం ద్రియ ఎరువుల వినియోగంపై దృష్టి సారించాలి.

– రాజ్‌కుమార్, ఏఓ ఎల్కతుర్తి

కూలీల కొరతతో నాట్లు జాప్యం



ఎస్సారెస్పీ ప్రధాన కాలువ ద్వారా నీటిని విడు దల చేయడంతో ఒక్కసారిగా వరి నాట్లు ఊపందుకు న్నాయి. నార్లు ఎదిగినప్పటికీ నాటు వేయడానికి కూలీల కొరత అధికంగా ఉంది. బీహార్ నుంచి మగ కూలీలు వచ్చినప్పటికి కొరత మాత్రం తీరడం లేదు. లోకల్ వరినాట్లు వేయడానికి కూలీలు ఎకరాకు రూ.5వేలు, ఆడ, మగ వరి నాట్లు వేయడానికి అదనంగా మరో రూ.500 తీసుకుంటున్నారు.

– ఎర్రబెల్లి సుధాకర్‌రావు, రైతు, సూరారం

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

- ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందిస్తున్న జెడ్పీటీసీ రవి

భీమదేవరపల్లి : హుస్నాబాద్ నియోజకవర్గ అభివృ ద్ధే ధ్యేయంగా ముందుకెళ్తున్నట్లు ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ అన్నారు. నూతన సంవత్సారాన్ని పురస్కరించుకొని జెడ్పీటీసీ వంగ రవి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మార్పాటి మహేందర్‌రెడ్డి ఆదివారం ఎమ్మెల్యేను హన్మకొండలోని ఆయన స్వగృహంలో కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం కేసీఆర్ సర్కార్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథం లోకి తీసుకురానున్నట్లు ఆయన వివరించారు.

వీరభద్రుడిని దర్శించుకున్న పొన్నం, అల్గిరెడ్డి



భీమదేవరపల్లి: మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంలో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన సంవత్స రంలో ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాల తో ఉండాలని కోరుతూ వీరభద్రస్వామిని మొక్కు కున్నట్లు వారు వెల్లడించారు. వారి వెంట కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు ప్రకాశ్, మ హిళ విభాగం అధ్యక్షురాలు స్వరూప, లక్ష్మారెడ్డి, మొండయ్య, వొల్లాల రమేష్, సురేష్, ప్రకాశ్ ఉన్నారు.

సమస్యలు పరిష్కంచేలా చూడాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్, యూనియన్ నాయకులు

ఎల్కతుర్తి: ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలని ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్‌ను పీఆర్‌టీయూ యూనియన్ నాయకులు కోరారు. హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యేకు యూనియన్ ప్రతినిధులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పీఆర్టీ యూ(తెలంగాణ) యూనియన్ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆదివారం ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మన్నె చంద్రయ్య, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రావులకార్ వెంకటేష్, రాష్ట్ర ఉపాధ్య క్షుడు దావు రమేష్, ములుగు జిల్లా ప్రధాన కార్యద ర్శి తాడిచర్ల రవి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బాధ్యుడు తోటపల్లి మహేష్, పాల్గొన్నారు.

ఆంధ్ర ప్రాంత బీసీ కులాలను చేర్చవద్దు



అమరధామం వద్ద నినాదాలు చేస్తున్న నాయకులు

పరకాల: ఆంధ్ర ప్రాంత బీసీ 'ఏ'కు సంబంధించిన 26 కులాలను తెలంగాణ ప్రాంత బీసీ కుల జాబితాలో చేర్చవద్దని బీసీ 'ఏ' కులాల హక్కుల పరిరక్షణ సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక అమరదామం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో సమితి రాష్ట్ర కమిటీ సభ్యుడు డాక్టర్ బయ్య సాంబమూర్తి మాట్లాడారు. ఆంధ్ర ప్రాంత బీసీ ఏకు సంబంధించిన 26 కులాలను తెలంగాణ ప్రాంత బీసీ కుల జాబితాలో చేర్చడంతో చాలా అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నేరేళ్ల విజయ్‌కుమార్, కొత్త పల్లి శంకర్, మహేందర్, శ్రవన్, సురేందర్, నేరేళ్ల రవి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రకు మద్దతుగా సంతకాల సేకరణ

రామన్నపేట: దళిత శక్తి ప్రోగ్రాం (డీఎస్పీ) వ్యవస్థా పకుడు డాక్టర్ విశారదన్ మహారాజు చేపట్టిన 10వేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర ఆదివారం నాటికి 6,900 కిలోమీటర్లు చేరుకుంది. ఈ సంద ర్భంగా పాదయాత్రకు మద్దతుగా వరంగల్ జిల్లా కేంద్రంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు మేకల సంపత్ తెలిపారు. వరంగల్ జిల్లా కేంద్రంలోని పోచమ్మ మైదాన్ సెంటర్ వద్ద ఆదివారం సంతకాల సేకరణ చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు సిలువేరు రవి, మురళీకృష్ణ, సునీల్, శ్రవణ్, నగేష్, మల్లికార్జున్, కళ్యాణ్, సందీప్ పాల్గొన్నారు.

భీంరెడ్డి సర్సింహారెడ్డి శతజయంతి ఉత్సవాలు



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

దామెర : కామ్రేడ్ భీంరెడ్డి నర్సింహారెడ్డి శతజయం తి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎంసీపీ ఐయూ జిల్లా సహాయకార్యదర్శి నీల రవీందర్, రాష్ట్ర కమిటీ సభ్యులు పరికిరాల భూమయ్య ఆది వారం అన్నారు. మండల కేంద్రంలో జెండాను ఆవి ష్కరించిన అనంతరం శతజయంతి ఉత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 9న హైద రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వ హించనున్న శతజయంతి వార్షిక ఉత్సవాలకు అధిక సంఖ్యలో కార్యకర్తలు, కవులు, కళాకారులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో జిల్లా నాయకులు చిరంజీవి, హంసరెడ్డి, ఒదయ్య, అక్బర్‌పాషా,లక్ష్మీకాంతరావు, ఎల్ల య్య, నారాయణ, ఐలయ్య పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి



పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే భిక్షపతి

పరకాల: నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా పెండింగ్ పనులన్నీ ఈ ఏడాది మార్చినెల వరకు పూర్తి చేయా లని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు మొలుగూరి భిక్షపతి కోరారు. పూర్తిచేయని పక్షంలో బీజేపీ పక్షాన పోరాటాలు కొనసాగిస్తామన్నారు. మండలంలోని కామారెడ్డిపల్లె గ్రామానికి చెందిన బీ ఎస్పీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు మొలుగూరి భిక్షపతి సమక్షంలో బీజేపీలో చేరారు. ఆదివారం పార్టీ కండువలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాచం గురుప్ర సాద్, నాయకుడు దేవునూరి మేఘనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పీ జయంత్‌లాల్, పరకాల పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి, పరకాల మండల అధ్యక్షుడు పుట్ట రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు సంఘ పురుషోత్తం, పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, ఆకుల రాంబాబు పాల్గొన్నారు.

నరేష్‌పై పీడీ యాక్ట్ నమోదు చేయాలి

ధర్మసాగర్(వేలేరు): అయ్యప్పస్వామిపై అనుచిత వాఖ్యలు చేసిన బైరి నరేష్‌పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని అయ్యప్పస్వామి ప్రచార సభ కమిటీ, బీజేపి శ్రేణులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం వేలేరుకు చెందిన అఖిత భారత అయ్య ప్పస్వామి ప్రచార సభ కమిటీ, వివిధ హిందూ సం ఘాల ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో బైరి నరేష్, రెంజర్ల రాజేష్‌లకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో వారిపై పీడీ యాక్ట్ నమోదు చేసి శిక్షించాలని కో రుతూ ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో అఖిత భా రత అయ్యప్పస్వామి సంఘం మండల అధ్యక్షుడు బొల్లిబోయిన శ్రీనివాస్, బీజేపీ మండల అధ్యక్షుడు రాజు, సంఘం ప్రధాన కార్యదర్శి ఎర్రగొల్ల శ్రీని వాస్, కమిటీ సభ్యులు అనిల్ కుమార్, రవి, ముద్ద సాని వీరన్న, మహేష్, కీర్తి సురేష్, పాల్గొన్నారు.

ముగ్గులో నాటి పోరాటం

- పరకాలలో ఆకట్టుకున్న మరో జలియన్ వాలాబాగ్ ముగ్గు



ఆకట్టుకుంటున్న మరో జలియన్ వాలాబాగ్ ముగ్గు

పరకాల: మరో జలియన్ వాలా బాగ్ ఘటనను స్మరించుకుంటూ.. పట్టణానికి చెందిన ఝెల్లంకి శోభారాణి వేసిన ముగ్గు ప్రజలను ఎంతో ఆకట్టు కుంటుంది. 15 ఏళ్ల కొత్త సంవత్సరం, సంక్రాంతి పండుగలకు అనేక అంశాలతో కూడిన రంగుల ముగ్గులు ఇంటి ముందు వేస్తూ పట్టణ, గ్రామీణ ప్రజలను ఆకర్షిస్తున్నారు. 1948 సెప్టెంబర్ 2న పర కాల ప్రాంతంలో జరిగిన ఘటన రజాకార్లు తెలం గాణ సాయుధ పోరాట యోధులను చెట్టుకు కట్టేసి దారుణంగా కాల్చివేసిన సంఘటన ప్రజలందరికి తెలిసేలా ఆదివారం తెల్లవారుజామున 2 ఉదయం 7 గంటల వరకు 5 గంటల పాటు శ్రమించి వేసిన ముగ్గుపై స్థానికులు, ప్రముఖులు, వ్యాపారస్తుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తాయి. నేడు దేశ భద్రత కోసం సైనికులు..నాడు దేశ ప్రజల స్వేచ్ఛ, స్వాతం త్ర్యం కోసం చేసిన ఉద్యమాలు ఎంతో గొప్పవని, అలాంటి వారి కోసం ఏడాదికి ఒక్కసారైనా కొన్ని గంటల పాటు శ్రమించి కుటుంబ సభ్యులందరి సహకారంతో వేయడం జరుగుతుందన్నారు. దేశం కోసం, దేశ రక్షణ కోసం పనిచేసేవారు అంటే తనకు ఎంతో ఇష్టమని శోభారాణి పేర్కొన్నారు.

వృద్ధుల సంక్షేమానికి కృషి చేయాలి



వృద్ధులతో మాట్లాడుతున్న నారాయణ

ఐనవోలు : వృద్ధులు, అనాథల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత కృషి చేయాలని ఎమ్మె స్పీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొక్కల నారాయణ అన్నారు. ఆదివారం మండలంలోని పున్నేలు క్రాస్ వద్ద ఉన్న కనకదుర్గ వృద్ధాశ్రమంలో ఆయన వృద్ధులకు దుస్తులు, పండ్లు పంపిణీ చేశా రు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ మం దకృష్ణ నాయకత్వంలోని మహాజన సోషలిస్టు పార్టీ ఆదేశాల మేరకు వృద్ధులు అనాథలు, వికలాంగుల తో ఆత్మీయ మమేకం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వాలు మేల్కొని ప్రభుత్వ పర్యవేక్ష ణలో ఆశ్రమాలు నెలకొల్పాలని కోరారు. కార్యక్ర మంలో ఎమ్మెస్పీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



ఆత్మకూరు: గుడెప్పాడ్‌లో కేక్‌కట్ చేస్తున్న ఏసీపీ



దామెర : చర్చిలో కేక్‌కట్ చేస్తున్న ఫాస్టర్లు



పరకాల: కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకుంటున్న జర్నలిస్టులు

కమలాపూర్/ఆత్మకూరు/ధర్మసాగర్/దామెర/ పరకాల/ఎల్కతుర్తి : గతేదాది తీపి, చేదు జ్ఞాప కాలను స్మరించుకుంటూ పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి, నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కమలాపూర్, ఆత్మకూరు, ధర్మసాగర్, దామెర, పరకాల, ఎల్కతుర్తి మండల కేంద్రాలతో పాటు అన్ని గ్రామాల్లో ప్రజలు వేడుకలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. శనివారం మహిళలు, చిన్నారులు తమ ఇళ్ల ముందు అందమైన రంగవల్లు లు అ లంకరించి నూతన సంవత్సరంలో తమ జీవితాలు కలకాలం కళకళలాడాలని ఆకాంక్షిం చారు. అత్మ కూరు మండలంలోని గుడెప్పాడ్‌లో ఏసీపీ శివరామ య్య, సీఐ గణేష్, ఎస్సై ప్రసాద్, మాజీ కోఆప్షన్‌మెంబర్ బాబుమియా కేక్‌కట్ చేశా రు.ధర్మసాగర్ మండలంలోని కరుణాపురం క్రీస్తు ప్రార్ధన మందిరంలో డిసెంబర్ 31 శనివారం రాత్రి ఆరాధనతో పాటుగా స్వాగతం పలికే ఆరాధన ఘనంగా నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా సీఐ బొలిమల్ల సంజీవ్ ఆధ్వర్యంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించారు. కార్యక్రమాల్లో పాస్టర్ కిషోర్‌పాల్, స్టాండింగ్ కమిటీ పెద్దలు, సదానందం, ప్రసాద్, రవీందర్, రాంచం దర్, శంకర్, స్వా మి, కుమార్, బాబు, మధు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.పరకాలలో చర్చిల్లో రాత్రి ప్రత్యేక ప్రార్ధనలు, కేక్ కటింగ్‌లు నిర్వహించగా దేవాలయాలకు భక్తులకు పెద్ద సం ఖ్యలో తరలివచ్చి అర్చనలు చేసుకున్నారు. యువ జన సంఘాల, వ్యాపార సంఘాలు, జర్నలిస్టులు, రాజకీయా పార్టీల నాయకులు, చిన్నారులు కేక్ కటింగ్‌లతో కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ముగ్గురికి గాయాలు

ఐనవోలు : మండలంలోని పంథిని గ్రామంలో రెం డు వేర్వేరుగా జరిగిన సంఘటనలో ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కక్కిరాలపల్లి గ్రామానికి చెందిన కంజర్ల యువతేజ పంథిని గ్రామ శివారులో బైక్‌పై వెళ్తుండ గా ప్రమాదవశాత్తు అదుపు తప్పి పడిపోగా కాలికి తీవ్ర గాయమైంది. మరో ఘటనలో పంథినికి చెం దిన సట్ల శ్రీశైలం, సట్ల అశోక్‌లు గ్రామశివారులో బైక్‌పై నుంచి అదుపుతప్పి పడిపోగా గాయాల య్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

విజేతలకు బహుమతుల అందజేత



బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

కమలాపూర్ : కమలాపూర్‌లోని కార్తీక్ సూపర్ మార్కెట్‌లో లక్కీడ్రాలో గెలుపొందిన విజేతలకు ఆదివారం బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిగా రూ.8 వేల విలువ గల ప్రెస్టీజ్ మిక్సీ కం గ్రైంఢడర్‌ను శివరాత్రి మహన్విత్ లక్కీ డ్రాలో గెలుచుకున్నాడు. ద్వితీయ బహుమతిగా 20 గ్రాముల వెండిని కుమ్మరి శ్రీకాంత్ గెలుచుకు న్నారు. సుద్దాల కార్తీక్, నంగునూరి సాగర్‌బాబు, దుర్వేష్, హరి, పవన్ బహుమతులు అందజేశారు.

రైల్వే ఎస్సీ, ఎస్టీ కార్యాలయంలో శౌర్య దివస్



నివాళులర్పిస్తున్న ఎస్సీ, ఎస్టీ నాయకులు

కాజీపేట రూరల్: కాజీపేట రైల్వే ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ అసోసి యేషన్ కార్యాలయంలో మహర్ భీమా కోరెగాం విజయ్‌స్తంభ్ (శౌర్య దివాస్)ను రైల్వే ఎస్సీ, ఎస్టీ నాయకులు ఆదివారం నిర్వ హించారు. ఈ సందర్భంగా రైల్వే నాయకుల తాత్కాలిక విజయ్ స్తంభ్ ఏర్పాటు చేసి నివాళులర్పించారు. కాజీపేట రైల్వే స్టేషన్ మేనేజర్ బాలరాజు, రైల్వే డాక్టర్ హరిబాబు పాల్గొని మాట్లాడారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ నాయకు లు పాకెట్ డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో రైల్వే ఎస్సీ, ఎస్టీ నాయకులు బి.వీరన్న, కెఎస్.రావు, సీహెచ్ తిరుపతి, శ్రీనుబాబు, వీరస్వామి, మురళీకృష్ణ, యాకయ్య, సుమన్, రెడ్డి శ్రీనివాస్, ఆర్.కుమార్, రమేష్ పాల్గొన్నారు.